ప్రజలు కేసీఆర్ పాలన కోరుతున్నారు



నాగారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు

కీసర: మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలవడం ఖాయమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో మంగళవారం బూత్‌స్థాయి పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ అధినేత రైతుబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు రైతులకు రైతుబంధు ఇచ్చారన్నారు. ప్రజలు, రైతులకు సంబంధించి కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేవిధంగా ప్రజల తరపున బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు, బీజేపీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలంతా మరోసారి కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని, ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎక్కువ సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. నాగారం మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్, కౌన్సిలర్లు గూడురు సబిత ఆంజనేయులుగౌడ్, మోకు జగన్మోహన్‌రెడ్డి, కౌకుట్ల మమతకృష్ణారెడ్డి, కౌకుట్ల అనంతరెడ్డి, అనితాసుధాకర్‌రెడ్డి, అన్నంరాజు లావణ్యశ్రీనివాస్, దివ్యదయాకర్‌రావు, గండి అంజయ్యగౌడ్, లతనర్సింహ్మారెడ్డి, వరకాల పెంటయ్య, సాయినాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించండి

ఘట్‌కేసర్: కారు గుర్తుకు ఓటేసి మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని మున్సిపాలిటీలోని ఎన్ఎఫ్‌సీనగర్ రెండో వార్డులో స్థానిక కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవిమహిపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రైతులు, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అమలు చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మాజీ సర్పంచ్ స్టీవెన్, వార్డు అధ్యక్షుడు యాదగిరిరావు, శివయ్య, శివ, ప్రేమలత, మాధవి, సునీత, కైరూన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రచారం

మేడ్చల్: బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 16వ వార్డులోని రాఘవేంద్రనగర్ కాలనీలో కౌన్సిలర్ ఉమానాగరాజు నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



16వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ ఉమానాగరాజు



ఎన్ఎఫ్‌సీనగర్‌లో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ రమాదేవిమహిపాల్‌గౌడ్

నా గెలుపు ఖాయం..

కీసరలో ఈటల రాజేందర్ రోడ్‌షో

వర్షంలోనూ తరలివచ్చిన జనం

ప్రజల దీవెనలే నిదర్శనం



ఈటల రాజేందర్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు,



కీసరలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

కీసర: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం రాత్రి కీసరలో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం పడుతున్నా.. కీసర ప్రజలంతా తనకు పెద్ద ఎత్తున స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని, తన గెలుపు ఖాయమని ప్రజలు ఇస్తున్న దీవెనలే ఇందుకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆ హామీల అమలులో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గుర్తు కమలంకు ఓట్లు వేసి తనను ఎంపీగా గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ పాలనతో విసుగు చెంది ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే కాంగ్రెస్ కూడా అదే దారిలో వెళ్తోందన్నారు. ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ రాష్ట్ర నేతలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, బీజేపీ కీసర మండల అధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, నేతలు నల్ల వెంకట్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌రెడ్డి, బాపిరెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

బీజేపీకి ఓటేస్తే అభివృద్ధి సాధ్యం

మేడ్చల్: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓటు వేస్తే అభివృద్ధి సాధ్యమని బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రేంకుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని పలు వార్డుల్లో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటుందని, మేడ్చల్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే సమస్యలు పరిష్కారం కావాలంటే బీజేపీ ఎంపీ మల్కాజ్‌గిరిలో ఉండటం అవసరమని అన్నారు. ఈటల రాజేందర్‌ను గెలిపిస్తే మల్కాజ్‌గిరితో పాటు మేడ్చల్ అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రచారంలో ఈశ్వర్, సుధాకర్‌రెడ్డి, అర్జున్, శ్రీనివాస్‌గౌడ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈటల గెలుపు ఖాయం

ఘట్‌కేసర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎంపీగా బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బాల్‌రాజ్‌ముదిరాజ్ అన్నారు. మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో మంగళవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి బీజేపీ గుర్తు కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని, మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ అర్చన, కరుణాకర్, దేవేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, సుధాకర్, రాజుముదిరాజ్, గణేశ్ ముదిరాజ్, కృష్ణముదిరాజ్ పాల్గొన్నారు.



మూడవ వార్డులో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీలోకి చేరికలు

కీసర: కేంద్రంలోని నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి -సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నేతలు, నాయకులు పెద్ద ఎత్తున బీజేపీలో చేరుతున్నారని మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, బీజేపీ నాగారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మధురానగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, కాలనీవాసులు మంగళవారం పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి, సూర్యశేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బీఎస్ఎన్ఎల్ రమేష్ ముదిరాజ్, బీజేపీ నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.



అంకుషాపూర్‌లో ప్రచారం చేస్తున్న ప్రవీణ్‌రావు, బాల్‌రాజ్



బీజేపీలో చేరుతున్న నాగారం మధురానగర్ కాలనీవాసులు

బూత్ లెవల్ కార్యకర్తల కృషితోనే విజయం సాధ్యం

పోచారం: లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ లెవల్ కార్యకర్తల కృషి అవసరమని ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతిమణి అన్నారు. అన్నోజిగూడలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం జరిగిన బూత్ కమిటీల సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి హస్తం గుర్తుకే ఓట్లు పడేలా పరిశ్రమించాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ అలుపెరుగని సైనికుల్లా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సరిత వెంకటేశ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అన్నోజిగూడలో మాట్లాడుతున్న ఏఐసీసీ పరిశీలకురాలు జ్యోతిమణి

బాక్సింగ్‌లో రోహన్‌కు గోల్డ్ మెడల్

మల్కాజిగిరి: 7వ యూత్ రాష్ట్ర బాక్సింగ్ పోటీల్లో మల్కాజిగిరికి చెందిన కాసా రోహన్ గోల్డ్ మెడల్ సాధించాడు. తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ నిర్వహించిన 51-54 కేజీ విభాగంలో హిందుస్థాన్ బాక్సింగ్ క్లబ్ తరపున కాసా రోహన్ పాల్గొన్నాడు. రోహన్‌ను కోచ్ సాగర్ అభినందించారు.

గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తా



ఎల్‌బీనగర్‌లో ప్రచారం చేస్తున్న వైష్ణవీ ప్రసాద్‌కు మద్దతు తెలుపుతున్న కాలనీ సంక్షేమ సంఘం నాయకులు

నాగోలు: మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి తనను ఎంపీగా గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్(వైష్ణవీ ప్రసాద్) అన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ, శివగంగ కాలనీ, నాగోలు పరిధిలోని సాయినగర్ కాలనీ, మమతానగర్, ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి ప్రాంతాల్లోని మంగళవారం వివిధ కాలనీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఎంపీ గెలిపిస్తే ప్రజలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందిస్తానని, ప్రతీ నియోజకవర్గంలో ఆదర్శ విద్యాలయాలు, ధర్మాసుపత్రులు నెలకొల్పుతానని అన్నారు. నిత్యం ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపరచిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దడ్డు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వానాథం, కైలాస్, సుశీల, చంద్రకళా తదితరులు పాల్గొన్నారు.

మల్కాజ్‌గిరిపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

– టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్

ఘట్‌కేసర్: మల్కాజ్‌గిరిపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీకి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దాసు బీబ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, బీ బ్లాక్ జాయినింగ్ కమిటీ సభ్యుడు మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలయాదవ్, రాధాకృష్ణ ముదిరాజ్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. మశ్చేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మల్లేశ్, వెంకటేశ్‌ముదిరాజ్, అంజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, దేవేందర్‌ముదిరాజ్, జంగారెడ్డి, ఆంజనేయులు, సంజీవరెడ్డి, జంగయ్యయాదవ్, రెండో వార్డు అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, ఖయ్యూమ్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న వజ్రేశ్‌యాదవ్, పావనీయాదవ్, మహేశ్‌గౌడ్

మల్కాజ్‌గిరిలో రజకుల మద్దతు కాంగ్రెస్‌కే..

మేడ్చల్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డికి రజక జేఏసీ నాయకులు మద్దతు ప్రకటించారు. మేడ్చల్‌లో దోబీఘాట్ వద్ద నిర్వహించిన రజక జేఏసీ సమావేశంలో రజక జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పంజగారి ఆంజనేయులు మాట్లాడుతూ తాము కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రజకులకు ఎన్నో వరాలు ప్రకటించి ఏవీ అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రజకులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్న కారణంగా రజకులు కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో రజక జేఏసీ, వివిధ పార్టీల రజక నాయకులు పోచయ్య, నరహరి, నర్సింహ, వెంకటేష్, రవి, దశరథ్, పాండు, సత్యనారయణ, మురళి, సాయి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం

మేడ్చల్: ఎన్నికలకు మరో వారం రోజులు మాత్రమే ఉండటంతో మేడ్చల్‌లో కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో స్పీడు పెంచారు. పట్టణ నాయకులు తమ వార్డుల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి తమ పార్టీ అభ్యర్థి సునీతమహేందర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్నారు. కౌన్సిలర్లు, నాయకులు జోరుగా పట్టణంలో అన్ని వీధుల్లో తిరుగుతున్నారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు మణికంఠ, చాపరాజు, ప్రియాంక మధుకర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సునీతమ్మను గెలిపించుకుందాం..

కీసర: మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న పట్నం సునీతామహేందర్‌రెడ్డికి ఓట్లు వేయాలని దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాయిగూడ అధ్యక్షుడు ముప్పు రామారావు, కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి రమేష్‌గుప్తా, జంగయ్యయాదవ్, శ్రావన్‌కుమార్‌గుప్తా, తటాకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో ఎన్నికల ప్రచారంలో సామల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



మేడ్చల్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

లోన్ యాప్స్‌లో అప్పులు తీర్చేందుకు చైన్ స్నాచింగ్

ప్రేమ జంటను అరెస్టు చేసిన పోలీసులు

అల్వాల్: జల్సాల కోసం అప్పులు చేసి అప్పులు తీర్చడం కోసం దొంగతనాలు చేస్తూ పోలీసులకు దొరికిపోయారు ఓ ప్రేమజంట. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మండలం చింతల్‌కు చెందిన వడ్డీ సాయితరుణ్(23), అర్కతల సౌమ్య(19)లు రెండు సంవత్సరాల నుంచి ప్రేమించుకుంటున్నారు. జల్సాలకు అలవాటు పడిన వీరు లోన్ యాప్స్ ద్వారా రుణం తీసుకుని అవి తీర్చడం కోసం దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం సోమవారం ద్విచక్ర వాహనంపై వచ్చిన వీరు అల్వాల్ హిల్స్‌లో ఒంటరిగా నడుచుకుంటూ వెళ్తున్న సీహెచ్ సువర్ణ మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కొని పారిపోయారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం సాయంత్రం అల్వాల్ ఐజి చౌరస్తాలో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపడింది. దీంతో వారిని అరెస్టు చేశారు. మూడున్నర తులాల బంగారు గొలుసుతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని అల్వాల్ సీఐ రాహుల్‌దేవ్ తెలిపారు.

జన్మదిన వేడుకలు

బోడుప్పల్: బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్లు చందర్‌గౌడ్, కళ్యాణ్ కుమార్, నేతలు తరుణ్‌గౌడ్, యాదగిరి, విశ్వంగుప్తా, అంజి శుభాకాంక్షలు తెలిపారు.



ఏసీఈ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ విజయ్‌కుమార్‌కు డాక్టరేట్



ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మండలం అంకుషాపూర్ ఏసీఈ(ఏస్) ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ విజయకుమార్‌కు కంప్యూటర్ సైన్స్ విభాగంలో గౌరవ డాక్టరేట్ లభించింది. ఏపీ అనంతపూర్‌లోని జేఎన్టీయూఏ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ కాస మాధవి పర్యవేక్షణలో "ఆన్ ఎఫెక్ట్ రిసోర్స్ అలకేషన ఇన్ బిగ్ డాటా కంప్యూటరింగ్ ఫర్ స్ట్రీమింగ్ డేటా" అంశంపై పరిశోధనకు గాను ఆయనకు అనంతపూర్ జేఎన్టీయూఏ విశ్వవిద్యాలయం డాక్టరేట్ బహుకరించింది. ఈ సందర్భంగా ఏసీఈ కళాశాల ప్రిన్సిపల్ చైర్మన్ గోపాలకష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి ఎం.పద్మావతి, ప్రిన్సిపల్ బీఎల్ రాజు, అధ్యాపక బృందం డాక్టరేట్ గ్రహీతను అభినందించారు.

ఎన్ఆర్ఈసీలో విద్యార్థుల వీడ్కోలు సమావేశం



విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎన్ఆర్ఈసీలో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసీఈ విభాగానికి చెందిన జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ లోకనాథం మాట్లాడుతూ విద్యార్థి దశ ముగించుకుని బయటి ప్రపంచంలోకి అడుగు పెడుతున్న విద్యార్థులు సమాజంలో మంచి గుర్తింపు పొందాలన్నారు. తమ కళాశాలలో చదువుతున్న సమయంలో విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఈసీఈ హెచ్‌ఓడీ పురుషోత్తం ప్రసాద్, కళాశాల కోశాధికారి త్రిలోక్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్

సాక్షి, మేడ్చల్ జిల్లా: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఫార్మసిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సోమ రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణగౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ ఫార్మసిస్టు సంక్షేమ సంఘాన్ని పటిష్ఠం చేస్తానన్నారు. అలాగే, సభ్యుల సంక్షేమ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఫార్మసిస్టుల హక్కుల కోసం పోరాడుతూనే.. ప్రజల ఆరోగ్య రక్షణకు చిత్తశుద్ధితో సభ్యుల సహాయ సహకారాలతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

నా ప్లాటులో అక్రమంగా ఇల్లు నిర్మిస్తున్నారు

ఘట్‌కేసర్: ఓపెన్ ప్లాటును కబ్జా చేసి ఇంటిని నిర్మిస్తున్న మేకల దాసు, మేకల సాయిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు హరికిషన్ కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఘట్‌కేసర్‌లోని సర్వే నంబర్ 489, 585, 593, 595, 596, 597లో ఓపెన్ ప్లాటు 1బి, 1సీలో 540 గజాల స్థలం కొనుగోలు చేశానని, నా ప్లాటులో వారు అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయమై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరాడు.

క్వారీ గుంతలో పడి విద్యార్థి గల్లంతు



యశ్వంత్ కోసం గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం

పోచారం: క్వారీ గుంతలో పడి ఓ విద్యార్థి గల్లంతైన చెందిన ఘటన పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొర్రెముల గ్రామ పరిధిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న యశ్వంత్(19) మంగళవారం సాయంత్రం తన తోటి విద్యార్థులతో కలిసి అన్నోజిగూడలోని క్వారీ గుంత వద్ద సెల్ఫీలు దిగడానికి వచ్చాడు. తనతో వచ్చిన ముగ్గురు స్నేహితులతో కలిసి సెల్ఫీలు దిగుతుండగా యశ్వంత్ కాలు జారి క్వారీ గుంతలో పడి గల్లంతయ్యాడు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందం ఘటనా స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు. అదే సమయంలో గాలి, వాన రావడంతో గాలింపు చర్యలు నిలిపివేసి బుధవారం కొనసాగిస్తామన్నారు. యశ్వంత్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు అని తెలిసింది.

ఆస్ట్రేలియన్ వీసాలకు టోఫెల్ ఐబిటి అర్హత

సాక్షి, సిటీబ్యూరో: అన్ని రకాల ఆస్ట్రేలియన్ వీసాల జారీకి కావాల్సిన ఆంగ్లభాషా ప్రావీణ్యతా పరీక్షల్లో టోఫెల్ ఐబిటికి గుర్తింపు లభించింది. ఈ విషయాన్ని అంతర్జాతీయ టాలెంట్ సొల్యూషన్స్ సంస్థ ఇటిఎస్ ప్రతినిధులు వెల్లడించారు. దీని వల్ల విద్యాభ్యాసం, వృత్తి-వ్యాపకాలు సంబంధిత కారణాలతో ఆస్ట్రేలియాకు వెళ్లే వారు ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని టోఫెల్ ఐబిటీ పరీక్ష అవకాశం ఇస్తుంది. ఈ సందర్భంగా ఇటిఎస్ ప్రతినిధులు మాట్లాడుతూ గత ఏడాది 1.20లక్షల మందికి పైగా విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుకున్నారని వీరిలో నగరవాసులు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారన్నారు.

ప్రతిభ చాటిన లోటస్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు

బోడుప్పల్: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ఆ పాఠశాల చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి వెల్లడించారు. బోడుప్పల్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పరీక్ష ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వెల్లడించారు. మానస, శ్రీనవ్య 10/10 జీపీఏ సాధించగా, శశి ప్రియ, ఆశ్రిత, సంకీర్త, నితిన్ కుమార్, మోహిత్ 10/9.8 జీపీఏ సాధించగా, మేధా సంజన, అక్షయ్, ధనుష్, నివేదిక సాత్విక్, సుప్రీత్ 10/9.5 జీపీఏ సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గోపాల్‌రెడ్డి అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.